సాక్షి వరంగల్

శనివారం । 18 । ఫిబ్రవరి । 2023



తెలుగును పరిరక్షించడం...

తెలుగును పరిరక్షించడం మన అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ పూర్వ సభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు.

- 8లో▸



మార్కెట్ ఆదాయానికి గండి

అధికారుల ఉదాసీనత.. వ్యాపారుల నిర్లక్ష్యంతో లక్ష్మీపురం మార్కెట్‌లో సుమారు రూ.1.50కోట్ల ఆదాయం కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

- 8లో▸

గరిష్టం/కనిష్టం
$34^0 / 21^0$

వాతావరణం

జిల్లాలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పొగమంచుతో కూడిన ఎండ ఉంటుంది. వాతావరణం పొడిగా ఉంటుంది. రాత్రిపూట చలిగా ఉంటుంది.

న్యూస్‌రీల్

రాష్ట్రస్థాయి క్యాంపునకు స్కౌట్స్ విద్యార్థులు



వర్ధన్నపేట: ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థులు హైదరాబాద్‌లో ఈనెల 20 నుంచి నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పెట్రోల్ క్యాంపునకు శుక్రవారం తరలివెళ్లారని పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్ తెలిపారు. పసునూరి రాంచరణ్, చెలకలపెల్లి భానుప్రసాద్, వశపాక అభిషేక్, అన్నారం శివానంద, సీనపెల్లి సాయికిరణ్, శాగంటి శివమణి తరలివెళ్లిన వారిలో ఉన్నారని, ఈనెల 20 నుంచి 24 వరకు క్యాంపులో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్ ప్రధాన కార్యదర్శి శైలజ, సామల వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ సైట్ ఆర్గనైజర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

నర్సంపేట: నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18న మహా శివరాత్రి, 19న జాగరణ, 20న అమావాస్య, 21న మంగళవారం వాతాంతపు సెలవు ఉన్నందున మార్కెట్‌లో క్రయ విక్రయాలు జరగవని, రైతులు గమనించి మార్కెట్‌కు తమ పంట ఉత్పత్తులు తీసుకురావొద్దని కోరారు.

20, 21న ప్రత్యేక మెడికల్ క్యాంపు

కాళోజీ సెంటర్: దృష్టి లోపం ఉన్న ఉపాధ్యాయులకు ఈనెల 20, 21 తేదీల్లో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు డీఈఓ డి.వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వీహెచ్ ఉపాధ్యాయులు నూతన, రెన్యూవల్ సర్టిఫికెట్ల కొరకు మీ సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ శనివారం నుంచి అందుబాటులోకి రానుందని, వీహెచ్ ఉపాధ్యాయులు క్యాంపునకు వెళ్లి సర్టిఫికెట్లు పొందాలని తెలిపారు.

అడ్‌హాక్ పద్ధతిన పోస్టింగ్‌లు ఇవ్వాలి

కాళోజీ సెంటర్: కోర్టు స్టే ద్వారా నిలిపివేసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో ప్రస్తుతం పదోన్నతులు చేపట్టి అడ్‌హాక్ పద్ధతిలో పోస్టింగ్‌లు ఇవ్వాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్, ప్రధాన కార్యదర్శి బద్దం వెంకటరెడ్డి ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పదోన్నతులు లేకపోవడం వల్ల సగటున ప్రతీ పాఠశాలలో రెండు ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు, అనేక పాఠశాలల్లో హెచ్‌ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే భాషా పండిట్‌లు, పీఈటీల విషయంలో న్యాయ వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించించి వెంటనే పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం చేపట్టాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలకు ముఖ్యమంత్రి హామీ మేరకు ప్రమోషన్లు ఇవ్వాలని వారు కోరారు.

డాక్టర్, ఫార్మసిస్టు పోస్టులకు నోటిఫికేషన్

గీసుకొండ: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆర్‌బీఎస్‌కే స్కీంలో ఉన్న రెండు మెడికల్ ఆఫీసర్, రెండు ఫార్మసిస్టు పోస్టులను కాంట్రాక్టు పద్ధతిపై భర్తీ చేయడానికి కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. మెడికల్ ఆఫీసర్ పోస్టులకు మల్టీజోన్–1కు సంబంధించి బీసీ–ఈ, ఓసీ ఉమెన్ కేటగిరీ అభ్యర్థుల నుంచి, ఫార్మసిస్టు పోస్టులకు జోన్–4(భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లా) నుంచి ఓసీ ఉమెన్, ఎస్సీ ఉమెన్ కేటగిరీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 20న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

నేడు ఏసు శిష్యుల విగ్రహాల ఆవిష్కరణ

గీసుకొండ: మరియపురంలో లూర్దుమాత దేవాలయ వార్షిక మహోత్సవం సందర్భంగా శనివారం ఏసుక్రీస్తు 12 మంది శిష్యుల(అపొస్తలుల) విగ్రహాలు, ఆలయ తోరణం, కల్వరి క్రాస్, తిరుకుటుంబ, లూర్దు మాత విగ్రహాలను వరంగల్ పీఠాధిపతి ఉడుముల బాల ఆవిష్కరిస్తారని చర్చి ఫాదర్ అన్నపురెడ్డి రాజారెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు సమిష్టి దివ్య బలిపూజ అనంతరం చర్చిలో ప్రత్యేక పూజ ఉంటుందని తెలిపారు. సాయంత్రం ఊరేగింపు ఉంటుందని, ఆదివారం చర్చిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పండుగ ఉంటుందని పేర్కొన్నారు.

వసూళ్లకు వస్తున్నారు..!



పన్నుల కోసం మళ్లీ స్పెషల్ డ్రైవ్

- 'గ్రేటర్' సహా 9 మున్సిపాలిటీల్లో బకాయిలు
- జీడబ్ల్యూఎంసీలో 54.87 శాతమే వసూళ్లు..
- అన్ని మున్సిపాలిటీల్లో అదే తీరు
- మార్చి నెలాఖరు వరకు గడువు..
- స్పెషల్ డ్రైవ్‌కు మున్సిపల్ అధికారుల సన్నద్ధం

సాక్షిప్రతినిధి, వరంగల్: ఉమ్మడి జిల్లాలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు మరో తొమ్మిది మున్సిపాలిటీలకు పన్నుల వసూలు భారంగా మారింది. మార్చి నెలాఖరు నాటికి పూర్తిస్థాయి వసూలు లక్ష్యం కాగా.. కొన్ని మున్సిపాలిటీల్లో 50 శాతం కూడా దాటలేదు. మరో 43 రోజుల్లో గడువు పూర్తవుతుండగా.. ఇంటి పన్నుల లక్ష్యసాధన ఎలా అన్న చర్చ మున్సిపల్ ఉద్యోగ వర్గాల్లో మొదలైంది. మున్సిపల్ కార్యాలయాలకు వెళ్లకుండానే ఇంటినుంచే పన్నులు చెల్లించే అవకాశం గ్రేటర్ వరంగల్ సహా అన్ని పురపాలక సంఘాలకు ప్రభుత్వం కల్పించింది. అయినా సంస్థలకు పన్నుల రూపేణా చేకూరాల్సిన ఆదాయం రావడం లేదు. పన్నుల బకాయిలపై సీరియస్‌గా స్పందించిన పురపాలక శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌కు మున్సిపల్ అధికారులు సిద్ధమయ్యారు. ఈ మేరకు బకాయిదారులకు నోటీసులు కూడా జారీ చేశారు.

ప్రత్యేక డ్రైవ్‌కు..

గ్రేటర్ వరంగల్ సహా 9 మున్సిపాలిటీల్లో పన్నుల బకాయిలు కోట్లలో పేరుకుపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టేందుకు అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. గతంలో ఆస్తిపన్ను చెల్లించనివారిపై కొరడా ఝుళిపించిన అధికారులు.. కొంతకాలంగా వేచిచూసే ధోరణిలో ఉన్నారు. దీంతో ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా పన్నులు పేరుకుపోయాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రూ.92.78కోట్లు వసూలు లక్ష్యం కాగా.. రూ.50.91కోట్లే(54.87) వసూలు అయ్యాయి. పరకాలలో రూ.298.10లక్షలకు రూ.143.12లక్షలు వసూలు కాగా.. రూ.154.98 లక్షలు వసూలు కావాల్సి ఉంది. జనగామలో

మున్సిపాలిటీల వారీగా ఇళ్లు, పన్నుల వివరాలు...

జిల్లా	కార్పొరేషన్/ మున్సిపాలిటీ	ఇళ్ల సంఖ్య	పన్నువసూలు డిమాండ్	వసూలు అయినవి	రావాల్సిన పన్ను (రూ.లక్షలలో...)
గ్రేటర్ వరంగల్		2,05,217	9278.00	5091.00	4187.00
హనుమకొండ	పరకాల	8,951	298.10	143.12	154.98
వరంగల్	నర్సంపేట	11,812	419.16	198.10	221.06
	వర్ధన్నపేట	3,368	59.16	25.21	33.95
మహబూబాబాద్	మహబూబాబాద్	21,557	483.12	271.10	212.02
	డోర్నకల్	3,239	72.15	34.12	38.03
	మరిపెడ	5,846	120.10	55.35	64.75
	తొర్రూరు	6,174	219.01	118.50	100.51
జేఎస్ భూపాలపల్లి	భూపాలపల్లి	12,068	731.30	258.45	472.85
జనగామ	జనగామ	13,997	501.30	229.15	272.15

రూ.501.30లక్షలకు.. రూ.229.15 లక్షలు, భూపాలపల్లిలో రూ.731.30లక్షలకు.. రూ.258.45లక్షలు.. ఇలా అన్ని మున్సిపాలిటీల్లో బకాయిలు పేరుకుపోయాయి. గతంలోనూ ఇలాగే పన్నుల బకాయిలు పేరుకుపోగా.. వసూలుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. మొండి బకాయిదారుల నుంచి వసూలుకు ప్రత్యేకంగా టీమ్‌లను ఏర్పాటు చేశారు. పెద్ద మొత్తంలో బకాయి ఉన్న వారిని గుర్తించి రెడ్ నోటీసులు జారీ చేశారు. ఆస్తులు జప్తు చేయడంలోనూ వెనుకాడలేదు. ఈసారి కూడా ఆస్తి, నల్లా పన్నులు బకాయిలు భారీగా పేరుకుపోయిన నేపథ్యంలో మళ్లీ స్పెషల్‌డ్రైవ్ చేయనున్న అధికారులు అన్ని అస్త్రాలను ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు.

పన్నుల లక్ష్యం ఛేదిస్తాం..

కొత్త వెబ్‌సైట్ వల్ల పన్నుల వసూళ్లపై కొంత ప్రభావం పడింది. సాంకేతిక సమస్యలు దాదాపు పరిష్కారమవుతున్నాయి. గడువులోగా ఆస్తి, నీటిపన్నుల లక్ష్యాలను ఛేదిస్తాం. పన్నుల వసూలు కోసం స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తాం.

– అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ డాక్టర్ బి.గోపి



మాట్లాడుతున్న కలెక్టర్ గోపి. పక్కన అదనపు కలెక్టర్ శ్రీవత్స

వరంగల్ రూరల్: జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు–మన బడి కింద చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మన ఊరు–మన బడి అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి, నాణ్యమైన విద్యనందించాలనే ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు పని చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మన ఊరు–మన బడి కింద చేపట్టిన పనులు అనుకున్న లక్ష్యంతో పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే ఐదారుసార్లు సమావేశాలు నిర్వహించామని, ప్రతీసారి ఏదో కొత్త సమస్యను ఎత్తుకొని పనుల విషయంలో కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల తీరుతెన్నులనుబట్టి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. గ్రౌండింగ్ అగ్రిమెంట్ పూర్తయిన పనులు, టెండర్ దశలో ఉన్న వాటి గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల స్థాయిలో ఎస్‌ఎంసీ చైర్మన్, సర్పంచ్, ప్రత్యేకాధికారులు సమావేశం ఏర్పాటు చేసుకొని.. సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించుకుంటే అభివృద్ధి పనులు ముందుకు సాగుతాయన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీవత్స కోట, డీఈఓ డి.వాసంతి, డీఆర్‌డీఓ సంపత్‌రావు, డీపీఓ కె.కల్పన, సంబంధిత ప్రత్యేకాధికారులు, ఎంపీడీఓలు, ఏపీఓలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను చదివించాలి



పురస్కారాలు అందుకున్న విద్యార్థినులతో డీఈఓ వాసంతి, జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్

- డీఈఓ వాసంతి

హన్మకొండ: తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని డీఈఓ వాసంతి అన్నారు. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ గ్రామీణ బాలికల ప్రతిభా పురస్కార అవార్డుల కార్యక్రమం హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం జరిగింది. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానంలో ఉత్తీర్ణులై 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రతిభా పురస్కార అవార్డులను ఆ సంస్థ అందించింది. ప్రతి జిల్లా నుంచి వంద మంది విద్యార్థినులను ఎంపిక చేసి పురస్కారాలు అందించారు. డీఈఓ వాసంతి, జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాళ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ బాలిక విద్యను ప్రోత్సహించడం మంచి పరిణామమన్నారు. కంపెనీ సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ పి.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులకు ప్రథమ బహుమతిగా రూ.5వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3,500 అందించామన్నారు. కార్యక్రమంలో కంపెనీ సీనియర్ జోనల్ మేనేజర్ సజన్‌కుమార్, భరత్, సుదర్శన్‌రెడ్డి, రాంప్రసాద్, సుమన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నరేష్ శర్మ, అనిల్‌రెడ్డి, రాహుల్, వాసు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి నిరంతర కృషి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్



సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న అరూరి రమేశ్

వర్ధన్నపేట: వర్ధన్నపేటను గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మార్చి నిరంతరం పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నామని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. శుక్రవారం రాత్రి వరంగల్–ఖమ్మం జాతీయ రహదారి వర్ధన్నపేట కొత్త బస్టాండ్ నుంచి ఎస్సీ కాలనీ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని అంబేడ్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రమేశ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధికి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. ప్రతిపక్ష పార్టీల వారు లేనిపోని విమర్శలు చేస్తూ తమ మనుగడను కాపాడుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోతు అరుణ, వైస్ చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్, పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, వార్డు కౌన్సిలర్లు తుమ్మల రవీందర్, తోటకూరి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగంలో నంబర్ వన్ చేస్తాం..

- పల్లె దవాఖాన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



డైరీ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట రూరల్: వైద్య రంగంలో నియోజకవర్గాన్ని నంబర్ వన్‌గా నిలిపేందుకు కృషి చేస్తామని, 57 రకాల వైద్య పరీక్షలు నిర్వహించేందుకు టీ హబ్‌ను త్వరలోనే ప్రారంభిస్తామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ముగ్దుంపురంలో పల్లె దవాఖానాను శుక్రవారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో 250 పడకల జిల్లా ఆస్పత్రిని 300 పడకలకు అప్‌గ్రేడ్ చేయించామన్నారు. వైద్య రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గానికి రూ.115కోట్లు మంజూరు చేశారని, ఆ పనులు సైతం కొనసాగుతున్నాయన్నారు. రైతులకు పెద్దపీట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, సీఎం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. కేంద్రం రైతులను నట్టేట ముంచాలని చూస్తోందని, రైతులకు అన్యాయం జరిగే వరకు వారి పక్షాన నిలబడి పోరాటం చేయడమే కాకుండా జైలుకెళ్లడానికి కూడా సిద్ధమన్నారు. అనంతరం కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మోతె కళావతి, ఎంపీడీఓ ఇంద్రసేనారెడ్డి, ఎంపీఓ సునీల్‌కుమార్‌రాజ్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ ప్రకాశ్, సర్పంచ్ పెండ్యాల జ్యోతి ప్రభాకర్, ఎంపీటీసీ చీకటి స్వరూప ఓదయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ఉపసర్పంచ్ రాజన్న, పంచాయతీ కార్యదర్శి రహీం, వైద్యాధికారి సరోజన తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాధనలో ఉద్యోగుల పాత్ర మరువలేనిది

నర్సంపేట: రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉద్యోగుల పాత్ర మరువలేనిదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. టీఎన్‌జీఓ యూనియన్ నర్సంపేట తాలూకా డైరీని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాలూకా అధ్యక్షుడు కడారి సురేష్ అధ్యక్షతన శుక్రవారం ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల కృషి అభినందనీయమని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్‌కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షుడు గద్దల రాజు, సహాయ కార్యదర్శి రామకృష్ణ, ఆనంద్, శ్రీధర్, వంశీ, నర్సంపేట తాలూకా కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు నగరానికి గవర్నర్

సాక్షి ప్రతినిధి, వరంగల్: వరంగల్ నగరంలోని హయగ్రీవాచారి మైదానంలో శనివారం ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగనున్న మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ పాల్గొననున్నారు. ఈ మేరకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఓరుగల్లు విశిష్టత, మహా శివరాత్రి పండుగ వైభవం చాటేలా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేశ్‌రెడ్డి శుక్రవారం తెలిపారు.

ఒట్టు తీసుకుని.. ఓటు వేయాలని..

- సబ్బండ వర్గాలను పలకరిస్తూ.. సమస్యలు తెలుసుకుంటూ..
- జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సాగిన టీపీసీసీ చీఫ్ రేవంత్ పాదయాత్ర
- బహిరంగ సభలో ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియంపై పొగడ్తలు.. విమర్శలు

జఫర్‌గఢ్/స్టేషన్‌ఘన్‌పూర్/జనగామ: అభిమానులు తరలిరాగా.. అడుగులో అడుగు వేస్తూ.. ఊరి ప్రజలతో మమేకమవుతూ.. పొలాల వద్ద రైతులు.. కూలీలను ఆప్యాయంగా పలకరిస్తూ.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 'హాథ్ సే హాథ్' జోడో పాదయాత్ర ఉత్సాహంగా ముందుకు సాగింది. జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం కూనూరు క్యాంపు వద్ద బస చేసిన రేవంత్‌రెడ్డికి.. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం గజమాలతో స్వాగతం పలికారు. ఉదయం 10.30 గంటలకు కూనూరు నుంచి మొదలైన పాదయాత్ర.. ఉప్పుగల్, పాంనూర్, శివునిపల్లి మీదుగా స్టేషన్‌ఘన్‌పూర్ శివాజీ చౌక్ వరకు సాగింది. రహదారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ.. వారు చెప్పిన సమస్యలు ఓపికతో విన్నారు. విన్నపాలు స్వీకరిస్తూ తల్లీ.. ఈ కాగితం నా దగ్గరే ఉంటుంది.. మన ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చారు. ఉప్పుగల్ శివారులో ఆటోలో వెళ్తున్న ఓ వృద్ధురాలితో రేవత్‌రెడ్డి మాట్లాడారు. అమ్మా.. బంగారు తెలంగాణలో నీ మెడలో బంగారమే లేకపాయే.. రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు మనకు ఇళ్లొచ్చినయ్.. అంటూ కాంగ్రెస్‌కే ఓటు వేయాలని ఒట్టు తీసుకున్నాడు.

రాజయ్య, కడియంను పొగిడి.. టార్గెట్ చేసి

స్టేషన్ ఘన్‌పూర్ బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి.. స్థానిక ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని పొగిడినట్టే పొగుడుతూ.. టార్గెట్ చేశారు. ఇద్దరు ఉప ముఖ్యమంత్రులుగా పని చేసి వందపడకల ఆస్పత్రి, డిగ్రీ కళాశాల తెచ్చుకోలేదన్నారు. రాజయ్య, కడియం ఒకరినొకరు కొట్టుకునేలా చేసి.. కేసీఆర్ సినిమా చూపిస్తున్నాడని అన్నారు. రాజకీయ భిక్షపెట్టిన కాంగ్రెస్‌కు ద్రోహం చేసిన రాజయ్యకు బీఆర్‌ఎస్‌లో పరాభవమే దక్కిందని, దొరగారి దొడ్లో బతకాలంటే.. గాడిదకంటే హీనంగా చూస్తారంటూ చురకలు వేశారు. టీడీపీలో ఉన్నప్పుడు ఆత్మగౌరవంతో పని చేసిన కడియం శ్రీహరి.. ఇప్పుడు కేసీఆర్ దొరల పాలనతో అవన్నీ వదిలి పెట్టినట్టు కనిపిస్తున్నదని విమర్శించారు.



తమ సమస్యలు చెప్పుకుంటున్న కూనూరు ప్రజలు



బైరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో..

ఉదయం 10.40 – 10.55 గంటలు..

పాదయాత్ర సందర్భంగా రేవంత్‌రెడ్డిని కూనూర్‌కు చెందిన రైతు శిరబోయిన శ్రీనివాస్, మరికొందరు రైతులు కలిశారు. ఉప్పుగల్లు రిజర్వాయర్ వద్ద గేట్‌వాల్వ్ ఏర్పాటు చేసి ఉప్పుగల్లు, కూనూర్, తమ్మడపల్లి(ఐ), కోనాయిచలం, తిడుగు, గర్మిళ్లపల్లి గ్రామాల మీదుగా ఉన్న ఆకేరు వాగులోకి నీరు విడుదల చేసేలా చూడాలని విన్నవించారు. అధికారంలోకి రాగానే గేట్‌వాల్వ్ బిగించి నీళ్లు వచ్చేలా చేస్తామని రేవంత్ చెప్పారు. కూనూరు పెద్దమ్మ గుడి వద్ద ముదిరాజ్‌లు రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు.

11.20 – 11.45 గంటలకు

ఉప్పుగల్లులో రోడ్డుపక్కన ఉన్న బైరి శ్రీనివాస్ ఇంటికి వెళ్లిన రేవంత్‌రెడ్డి.. కుటుంబ సభ్యులను పలకరించాడు. అధికారంలోకి వస్తే.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వివరించారు. తమ గ్రామానికి బస్సు రావడం లేదని అక్కడే ఉన్న మహిళలు పీసీసీ చీఫ్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపంచాయతీ వద్ద జీపీ సిబ్బంది రేవంత్‌ను కలిసి సమస్యలు ఏకరువు పెట్టారు. నెలకు రూ.8,500 వేతనం సరిపోవడం లేదని చెప్పగా.. మన ప్రభుత్వం వచ్చాక గొప్పగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కొద్ది దూరం వెళ్లిన తర్వాత రోడ్డుపక్కనే ఉన్న ఆటో డ్రైవర్లను రేవంత్‌రెడ్డి పలకరించారు.

మధ్యాహ్నం 12.30 గంటలకు..

ఉప్పుగల్లులో ఓ గౌడన్న పొద్దాదు కల్లు తీసుకుని ఇంటికి వెళ్తుంటే.. ఆపిన రేవంత్‌రెడ్డి లొట్టి చేతికి తీసుకుని ధర ఎంతనే.. లాభం ఉంటుందా.. అంటూ అడిగారు. గ్రామ శివారులో రైతు కావటి రాజయ్య మొక్కజొన్న కొయ్యకాళ్లను కాడెద్దులతో దున్నుతుండగా.. రేవంత్ వెళ్లి నాగలి చేతిలోకి తీసుకుని.. కొద్దిదూరం దున్నాడు. తాతా.. మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒకేసారి రూ.2లక్షల బ్యాంకు రుణం మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సీతక్క, పార్టీ సీనియర్ నాయకులు మల్లు రవి, షబ్బీర్ అలీ, జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ సింగపురం ఇందిర, నాయకులు గంగారపు అమృతరావు, దొమ్మాటి సాంబయ్య, చేపూరి వినోద్, అన్నెబోయిన భిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, సీహెచ్.కృష్ణమూర్తి, సదయ్యగౌడ్, నూకల ఐలయ్య, తాటికాల రాజేందర్‌తో కలిసి స్టేషన్ ఘన్‌పూర్‌కు చేరుకున్నారు.

హెల్త్ సిటీగా వరంగల్

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ సంచాలకుడు శ్రీనివాసరావు

రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించాలి

ఎస్సీ రైతులకు తేనెటీగల పెంపకంపై శిక్షణ

- వివరాలు 10లో▸

పార్టీ నాయకుడిని.. అధికారిని రెండూ నేనే

- కాంగ్రెస్ నాయకుడితో ఫోన్‌లో వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్
- సోషల్ మీడియాలో వాయిస్ రికార్డు చక్కర్లు

వర్ధన్నపేట: ఆయన ఒక గెజిటెడ్ అధికారి.. ఓ పార్టీ నాయకుడు ఫ్లెక్సీల ఏర్పాటు.. వాటిపై ఫీజు చెల్లింపుపై మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. 'మీరే అంటున్నారు కదా.. నేను టీఆర్‌ఎస్ నాయకుడిని, అధికారిని రెండూ నేనే' అనడం చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే.. వర్ధన్నపేటలో గురువారం టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పాదయాత్ర జరిగింది. ఈ క్రమంలో స్థానిక మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్‌కు అంబేడ్కర్ విగ్రహం వద్ద శుభ్రం చేయడం, ఫ్లెక్సీల ఏర్పాటుపై కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కి శ్రీకాంత్ ఫోన్‌చేశారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద అపరిశుభ్రంగా ఉందని, అక్కడ శుభ్రం చేయించలేదని అడగడంతో మేము శుభ్రం చేస్తే మీరు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటారా.. అని వ్యంగంగా అన్నారు. దీనిపై ఇద్దరి మధ్య సంభాషణలో 'ఫ్లెక్సీలకు ఫీజు మా టీఆర్‌ఎస్ వాళ్లు కూడా కట్టారు.. తెలుసుకదా ఒకసారి.. అని కమిషనర్ చెప్పగా.. 'మీ టీఆర్‌ఎస్ వాళ్లు ఉంటారా సర్' అని కాంగ్రెస్ నాయకుడు అడగగా.. 'అంతే కదా.. తెలంగాణ ప్రభుత్వం' అని సమాధానం ఇచ్చారు. 'మీరు టీఆర్‌ఎస్ నాయకులా.. ప్రభుత్వ అధికారా' అని అనగా 'రెండూ' అంటూ కమిషనర్ సమాధానం ఇచ్చారు. ఇప్పుడు ఈ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

పత్రికా ప్రకటన

తేది: 14-02-2023

ఇందుమూలముగా సంబంధితులందరికి తెలుపునది ఏమనగా జంగేడు గ్రామము, భూపాలపల్లి మండలము, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పట్టా సర్వే నెంబర్లు అయిన సర్వే నెంబర్లు: 962, 963, 965, 967, 1394, 1396, 1400, 1401, 1419, 1420, 1421, 1447, 1448, 1470, 1471, 1472, 1473, 1480, 1482, 1484, 1542 & 1543 టి.ఎస్.జెన్.కో., చెల్పూరు గారిచే కన్వేయర్ బెల్ట్ నిర్మాణమునకు సేకరించదలచిన RFCTLA RR Act, 2013 ప్రకారము భూసేకరణ ప్రాథమిక నోటిఫికేషన్ (P.N) మరియు డిక్లరేషన్ (Declaration) ప్రతిపాదనలు జిల్లా కలెక్టరు, జయశంకర్ భూపాలపల్లిగారిచే ఆమోదించబడి (ఉత్తర్వు నంఖ్య: G/704/2017, తేది: 22-05-2020 జిల్లా గెజిట్, దిన పత్రికలు మరియు గ్రామ ప్రచురణ (Village Substance) గావించబడి రూల్ (8) ననుసరించి ఎకరము ఒక్కంటికి రూ. 16,50,000/- జిల్లా స్థాయి భూసేకరణ చర్చలలో (DLLNC) నిర్ణయించబడి ఈ భూసేకరణ కేసు అవార్డు దశలో ఉన్నది.

పైన తెలిపిన సర్వే నెంబర్లకు డిక్లరేషన్ ప్రకారము ఈ దిగువ పట్టాదార్లు, ఆక్రమణదారులు మరియు వాస్తవ స్వాధీనదారుల పేర్లు ప్రకటించబడినది.

క్రమ సంఖ్య	సర్వే నెంబర్	పట్టాదారు పేరు	అనుభవదారు పేరు	సర్వే రిపోర్టు ప్రకారము అనుభవదారు పేరు	విస్తీర్ణము
1	2	3	4	5	6
1	962	కన్నం రామస్వామి, తండ్రి: రాయమల్లు కిన్నెర రాజయ్య, తండ్రి: సంజీవ రెడ్డి గజ్జి పోచయ్య, తండ్రి: సమ్మయ్య	కన్నం సంతోష్, తండ్రి: రామస్వామి కిన్నెర రాజయ్య, తండ్రి: సంజీవ రెడ్డి గజ్జి పోచయ్య, తండ్రి: సమ్మయ్య	కన్నం సంతోష్, తండ్రి: రామస్వామి ముక్కెర రజిత, భర్త: రవి	0-01 0-02 1/4
2	963	కన్నం శంకరయ్య, తండ్రి: రాజయ్య కిన్నెర సారయ్య, తండ్రి: దుర్గయ్య	కన్నం శంకరయ్య, తండ్రి: రాజయ్య కిన్నెర రజిత, భర్త: సమ్మయ్య	బోయిని మధుకర్, తండ్రి: నర్సయ్య బోయిని రాజయ్య, తండ్రి: నర్సయ్య బోయిని సాంబమూర్తి, తండ్రి: నర్సయ్య	0-01 0-08 1/4 0-04 1/2
3	965	బొల్ల రవి, తండ్రి: తిరుపతి తుల రాజయ్య, తండ్రి రాజారాం	బొల్ల రవి, తండ్రి: తిరుపతి తుల రాజయ్య, తండ్రి రాజారాం	కిన్నెర బాలయ్య, తండ్రి: రాజయ్య ముక్కెర రజిత, భర్త: రవి	0-09 0-06 1/2
4	970	పోలినేని రమేష్, తండ్రి: మల్లయ్య తాళ్ల ఓదెలు, తండ్రి: లింగయ్య తాళ్ళ సమ్మయ్య, తండ్రి: రాజయ్య పోలినేని సమ్మయ్య, తండ్రి: మల్లయ్య గజ్జి చిన్న సమ్మయ్య, తండ్రి: మల్లయ్య తిప్పని రాజలింగయ్య, తండ్రి: చంద్రయ్య	పోలినేని రమేష్, తండ్రి: మల్లయ్య తాళ్ల ఓదెలు, తండ్రి: లింగయ్య తాళ్ళ సమ్మయ్య, తండ్రి: రాజయ్య పోలినేని సమ్మయ్య, తండ్రి: మల్లయ్య గజ్జి చిన్న సమ్మయ్య, తండ్రి: మల్లయ్య రొంగల ఓదెలు, తండ్రి: పెద్ద కొమురయ్య	రొంగల ఓదెలు, తండ్రి పెద్ద కొమురయ్య	0-11 1/4
5	1394	పోలవేని వసంత, భర్త: అయిలయ్య మూల ముకుంద రెడ్డి, తండ్రి: కనక రెడ్డి బొడ్డు సమ్మయ్య, తండ్రి: బాలయ్య దుర్గం మల్లయ్య, తండ్రి: బుచ్చయ్య బొడ్డు ఎల్లయ్య, తండ్రి: ఐలయ్య పోలవేని ఆగమ్మ, భర్త: రాజయ్య మేకల బాపు, తండ్రి: మల్లయ్య సుంకు రామయ్య, తండ్రి: రాజయ్య బడితెల వసంత, భర్త: కుమారస్వామి	పోలవేని వసంత, భర్త: అయిలయ్య బొడ్డు మల్లయ్య, తండ్రి: అయిలయ్య బొడ్డు సమ్మయ్య, తండ్రి: బాలయ్య దుర్గం మల్లయ్య, తండ్రి: బుచ్చయ్య దుర్గం రాములు, తండ్రి: బుచ్చయ్య మేకల చిన్న మల్లయ్య, తండ్రి: కొమురయ్య మేకల బాపయ్య, తండ్రి: రామయ్య పోలవేని ఐలయ్య, తండ్రి: ఎల్లయ్య బొడ్డు కనకయ్య, తండ్రి: పోషం బొడ్డు ఎల్లయ్య, తండ్రి: అయిలయ్య దుర్గం లక్ష్మయ్య, తండ్రి: మల్లయ్య పోలవేని ఆగమ్మ, భర్త: రాజయ్య మేకల బాపు, తండ్రి: మల్లయ్య సుంకు రామయ్య, తండ్రి: రాజయ్య బడితెల వసంత, భర్త: కుమారస్వామి	బండారి శంకరయ్య మేకల బక్కయ్య మేకల రామయ్య	0-00 1/2 0.05 1/4 0.01 1/2
6	1396	బండారి తిరుపతి, తండ్రి: రాజయ్య బండారి లక్ష్మయ్య, తండ్రి: లింగయ్య బండారి మొగిలి, తండ్రి: రాజయ్య బండారి పోశయ్య, తండ్రి: రాజయ్య గుమ్మడి చంద్రయ్య, తండ్రి: మల్లయ్య కోదూరి లింగయ్య, తండ్రి: రాజయ్య బొడ్డు సమ్మయ్య, తండ్రి: బాలయ్య ఎర్రబెల్లి మల్లయ్య, తండ్రి: బానయ్య	బండారి తిరుపతి, తండ్రి: రాజయ్య బండారి లక్ష్మయ్య, తండ్రి: లింగయ్య బండారి మొగిలి, తండ్రి: రాజయ్య బండారి పోశయ్య, తండ్రి: రాజయ్య గుమ్మడి చంద్రయ్య, తండ్రి: మల్లయ్య కోదూరి లింగయ్య, తండ్రి: రాజయ్య బొడ్డు సమ్మయ్య, తండ్రి: బాలయ్య ఎర్రబెల్లి మల్లయ్య, తండ్రి: బానయ్య	గంట చంద్రయ్య	0-05 3/4
7	1400	రాజసింహారావు,తండ్రి:వెంకటముత్యంరావు మేకల రాజయ్య, తండ్రి: రామయ్య	చల్లూరి ఎర్రయ్య, తండ్రి: రాజయ్య పుప్పాల తులసయ్య, తండ్రి: వీరయ్య నారం దుర్గయ్య, తండ్రి: దుర్గయ్య	దుర్గం బక్కయ్య దుర్గం రుక్కక్క నారం దుర్గయ్య, తండ్రి: ఓదేలు పుప్పాల మల్లయ్య, తండ్రి: వీరయ్య	0-00 3/4 0-03 3/4 0-04 0-00 1/4
8	1401	దుర్గం బానయ్య, తండ్రి: ఎర్రయ్య	చెలుమేటి పెద్దసమ్మక్క, భర్త: పోశమల్లు	బండారి శంకరయ్య, తండ్రి: లింగయ్య	0-11 1/4
9	1419	బిల్ల రాజిరెడ్డి, తండ్రి: రామ్‌రెడ్డి బందం రమేష్, తండ్రి:మల్లయ్య ఎర్రబెల్లి చంద్రయ్య, తండ్రి: బానయ్య దుర్గం మల్లయ్య, తండ్రి: లస్మయ్య	బంద పోశమల్లు, తండ్రి:బుచ్చయ్య బందం రమేష్, తండ్రి:మల్లయ్య ఎర్రబెల్లి చంద్రయ్య, తండ్రి: బానయ్య దుర్గం మల్లయ్య, తండ్రి: లస్మయ్య చల్లూరి లింగయ్య, తండ్రి: కిష్టయ్య చల్లూరి పోచయ్య, తండ్రి: అల్లూరి చల్లూరి రాజయ్య, తండ్రి: అల్లూరి	చల్లూరి రాజయ్య, తండ్రి:ఎల్లయ్య	0-01 1/4
10	1420	చల్లూరి నర్సయ్య, తండ్రి:దుర్గయ్య మంద సైనయ్య, తండ్రి: అయిలయ్య	చల్లూరి సమ్మయ్య, తండ్రి: పెద్దమల్లయ్య చల్లూరి దుర్గయ్య, తండ్రి: నర్సయ్య చల్లూరి సమ్మయ్య, తండ్రి: నర్సయ్య చల్లూరి రాజయ్య, తండ్రి: మల్లయ్య	చల్లూరి దుర్గయ్య, తండ్రి:నర్సయ్య చల్లూరి సమ్మయ్య, తండ్రి:నర్సయ్య దుర్గం రుక్కక్క	0-02 0-01 0-00 1/4
11	1421	బండారి మొగిళి తండ్రి: రాజయ్య బండారి లింగయ్య, తండ్రి: పోచయ్య బండారి చంద్రయ్య, తండ్రి: పోచయ్య బండారి పాపయ్య, తండ్రి: లింగయ్య బండారి తిరుపతి, తండ్రి: రాజయ్య	బండారి మొగిళి, తండ్రి: రాజయ్య బండారి శంకరయ్య, తండ్రి: లింగయ్య బండారి చంద్రయ్య, తండ్రి: పోచయ్య బండారి పాపయ్య, తండ్రి: లింగయ్య బండారి తిరుపతి	బండారి పోచయ్య, తండ్రి: లింగయ్య బండారి శంకరయ్య, తండ్రి:లింగయ్య బండారి లక్ష్మయ్య, తండ్రి: లింగయ్య	0-01 1/4 0-03 1/2 0-02 1/4
12	1447	తొస్సునూరి దుర్గయ్య, తండ్రి: మీనయ్య మాడ బ్రహ్మారెడ్డి, తండ్రి: మోహన్‌రెడ్డి కొదారి రాజయ్య, తండ్రి: పోశమల్లు	చల్లా లింగయ్య, తండ్రి:అయిలుకొమురు మాడ బ్రహ్మారెడ్డి, తండ్రి:మోహన్‌రెడ్డి కొదారి రాజయ్య, తండ్రి:పోశమల్లు తొస్సునూరి దుర్గయ్య, తండ్రి:మీనయ్య పూసల వీరాచారి, తండ్రి:రమణాచారి	కొదారి రంజిత్, తండ్రి: సారయ్య కొదారి రంజిత్, తండ్రి: సారయ్య చల్లా మొగిళి, తండ్రి:రామయ్య	0-03 0-00 1/4
13	1448	సుంకరి అగయ్య, తండ్రి:రామయ్య అంకర్ల రవీందర్, తండ్రి:చంద్రయ్య	సుంకరి బాపయ్య, తండ్రి: పోచయ్య సుంకరి అగయ్య, తండ్రి:రామయ్య అంకర్ల రవీందర్, తండ్రి: చంద్రయ్య	పేరు లేదు యర్రబెల్లి మల్లయ్య, తండ్రి:బానయ్య	0-00 1/2 0-00 1/2
14	1470	చల్ల చంద్రయ్య, తండ్రి: బ్రహ్మయ్య	చల్లా వజ్రమ్మ, భర్త: గట్టయ్య	చల్ల వజ్రక్క, భర్త: గట్టయ్య చల్ల చిన్న ఐలయ్య, తండ్రి:మల్లయ్య సుంకరి రాజమ్మ, భర్త:పోచమల్లు సుంకరి ఓదెలు, తండ్రి: అగయ్య సుంకరి ఓదెలు, తండ్రి: అగయ్య; సుంకరి రాజయ్య, తండ్రి: అగయ్య; ఆకుల రమేష్, తండ్రి: చంద్రయ్య సుంకరి రాజమల్లు, భర్త: పోచమల్లు	0-00 1/4 0-02 0-02 1/2 0-00 1/2 0-01 0-04 1/4
15	1471	సుంకరి కొమురయ్య, తండ్రి:నర్సయ్య	చల్ల నర్సమ్మ, భర్త:మల్లయ్య	చల్లా ఐలయ్య, తండ్రి: రాజీరు చల్ల వజ్రక్క, భర్త: గట్టయ్య	0-03 3/4 0-03 1/4
16	1472	ఎర్ల మల్లయ్య, తండ్రి: పోచమల్లు	బడితెల లక్ష్మి, భర్త: కొమురయ్య బడితెల మధునమ్మ, భర్త:వెంకటయ్య	బొతు లక్ష్మి, భర్త: కిష్టయ్య	0-00 1/2
17	1473	బొతు కిష్టయ్య, తండ్రి:మల్లయ్య గుంటి వీరయ్య, తండ్రి: గట్టయ్య	బొతు కిష్టయ్య, తండ్రి:మల్లయ్య గుంటి వీరయ్య, తండ్రి: గట్టయ్య	చల్ల ఐలయ్య, తండ్రి:రాజీరు యర్రబెల్లి చంద్రయ్య, తండ్రి:బానయ్య యర్రబెల్లి మల్లయ్య, తండ్రి:బానయ్య	0-00 1/4 0-02 0-02 1/4
18	1480	పానగోటి రమేష్, తండ్రి: రాజమల్లు బంద పోశమల్లు, తండ్రి: బుచ్చయ్య	పానగోటి రమేష్, తండ్రి: రాజమల్లు బంద ఓదమ్మ, భర్త: పోశమల్లు	బంద మొండయ్య, తండ్రి:పోశమల్లు బంద ఓదక్క, భర్త: పోశమల్లు	0-00 1/2 0-00 1/2
19	1482	కొదారి రాజయ్య, తండ్రి:పోచమల్లు బడితెల రాజయ్య, తండ్రి:చంద్రయ్య	కొదారి రాజయ్య, తండ్రి:పోచమల్లు బడితెల రాజయ్య, తండ్రి:చంద్రయ్య	బొతు లక్ష్మి, భర్త: కిష్టయ్య కొదారి రాజు, తండ్రి: రాజయ్య యర్రబెల్లి చంద్రయ్య, తండ్రి:బానయ్య యర్రబెల్లి మల్లయ్య, తండ్రి: బానయ్య	0-00 1/2 0-01 0-00 3/4 0-01 3/4
20	1484	అమరకొండ ఐలయ్య, తండ్రి:మల్లయ్య	అమరకొండ ఐలయ్య, తండ్రి:మల్లయ్య	చల్లా ఐలయ్య, తండ్రి: రాజీరు	0-02 1/2
21	1542	కొత్త మల్లయ్య, తండ్రి: రాజయ్య కొత్త గట్టయ్య, తండ్రి: రాజవీరు కొత్త రాధా, భర్త: మొగిలయ్య చిత్తారి కుమారస్వామి, తండ్రి:వెంకటస్వామి చిత్తారి సంపత్, తండ్రి: వెంకటస్వామి చిత్తారి రాజయ్య, తండ్రి: పెద్ద రామయ్య కొత్త గట్టయ్య, తండ్రి:రాజయ్య కొత్త రాజయ్య, తండ్రి:మల్లయ్య కొత్త చంద్రయ్య, తండ్రి:రాజయ్య కొత్త లచ్చమ్మ, భర్త: రాజయ్య	కొత్త మల్లయ్య, తండ్రి: రాజయ్య కొత్త గట్టయ్య, తండ్రి: రాజవీరు కొత్త రాధా, భర్త: మొగిలయ్య చిత్తారి కుమారస్వామి,తండ్రి:వెంకటస్వామి చిత్తారి సంపత్, తండ్రి: వెంకటస్వామి చిత్తారి రాజయ్య, తండ్రి: పెద్ద రామయ్య కొత్త గట్టయ్య, తండ్రి:రాజయ్య చిత్తారి తారయ్య, తండ్రి:పెద్దరామయ్య చిత్తారి జనార్దన్, తండ్రి:పెద్దమల్లయ్య నలిగేటి రమేష్, తండ్రి:కొమురయ్య కొత్త చంద్రయ్య, తండ్రి:రాజయ్య కొత్త లచ్చమ్మ, తండ్రి:రాజయ్య	ఎలకంటి జగ్గయ్య, తండ్రి:రాజమౌళి ఎలకంటి జగ్గయ్య, తండ్రి:రాజమౌళి గోరంట్ల రాజేలు, తండ్రి: వెంకటయ్య కట్ల రాజన్న, తండ్రి:సుందరయ్య కట్ల వెంకటయ్య, తండ్రి: బ్రహ్మయ్య	0-01 0-00 1/2 0-00 1/2 0-04 3/4 0-05
22	1543	గోరంట్ల రాజేలు, తండ్రి:వెంకటయ్య ఎలకంటి జగ్గయ్య, తండ్రి:రాజమల్లు కట్ల వెంకటయ్య, తండ్రి:బ్రహ్మయ్య నలిగేటి మల్లమ్మ భర్త: కొమురయ్య గోరంట్ల కైలాసం, తండ్రి: వైకుంఠం గోరంట్ల రాజమల్లు, తండ్రి: వెంకటయ్య	గోరంట్ల రాజేలు, తండ్రి:వెంకటయ్య ఎలకంటి జగ్గయ్య, తండ్రి:రాజమల్లు కట్ల లక్ష్మి, భర్త: సుందరయ్య నలిగేటి మల్లమ్మ భర్త: కొమురయ్య గోరంట్ల కైలాసం, తండ్రి: వైకుంఠం గోరంట్ల రాజమల్లు, తండ్రి: వెంకటయ్య	ఆవుల నర్సయ్య, తండ్రి: నర్సయ్య	0-01
				మొత్తము	3-15 1/4

వాస్తవ స్వాధీనదారుల వద్ద అవార్డు విచారణ సమయములో సరియగు భూమి హక్కు పత్రములు సమర్పించనందున సదరు వాస్తవ స్వాధీనదారులు చాలా కాలముగా ఈ భూములను స్వాధీనములో ఉంచుకొని అనుభవించుచున్న పక్షములో అట్టి నిర్దీత గడువు 10 సంవత్సరములకు మించి ఉన్నచో అట్టి వాస్తవ స్వాధీనదారులను భూమిపై హక్కు గల వారీగా భావించవచ్చును.

కావున పైన తెలిపిన పట్టేదారులకు ఈ విషయములో ఏవైన అభ్యంతరములున్నచో ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 15 దినములలోపల తమ తమ అభ్యంతరములను తెలుపుచూ వినతి పత్రము సమర్పించవలసి యుండునని ఇందుమూలముగా తెలియపరచనైనది. సరియగు అభ్యంతరములు రాని పక్షములో వాస్తవ స్వాధీనదారులను హక్కుదారులుగా నిర్ణయించి వారి పేరున నష్టపరిహారము చెల్లించబడునని తెలుపనైనది.

సం/- భూసేకరణ అధికారి మరియు, రెవెన్యూ డివిజనల్ అధికారి, భూపాలపల్లి

‘లక్ష్మీపురం’ ఆదాయానికి గండి

- మార్కెట్లో అద్దె వసూళ్లపై అధికారుల నిర్లక్ష్యం
- కవర్‌షెడ్, ఓపెన్ ప్లాట్లను పట్టించుకోని అధికారులు
- అస్తవ్యస్తంగా కూరగాయల మార్కెట్
- అడ్రస్ లేని అగ్రిమెంట్ ప్రక్రియ



వరంగల్ లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్


వాహనాల పార్కింగ్, రైతులు, వ్యాపారులు నిద్రించేందుకు ఆవాసంగా కవర్ షెడ్

వరంగల్: వరంగల్ లక్ష్మీపురంలోని మోడల్ కూరగాయల మార్కెట్‌ను ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించింది. అధికారుల ఉదాసీనత కారణంగా వ్యాపారుల నిర్లక్ష్యంతో ఈఏడాది సుమారు రూ.1.50 కోట్ల ఆదాయం మార్కెటింగ్ శాఖ కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. మోడల్ మార్కెట్‌లో 95 కమిషన్ లైసెన్స్‌దారులకు 82 మడిగెలు, చిల్లర వ్యాపారులకు కవర్ షెడ్‌లో 158 ప్లాట్లు, బహిరంగంగా మరో 230 ప్లాట్లను అధికారులు చోటోమోటా వ్యాపారులకు అప్పగించారు. ఇవి కాకుండా అనధికారికంగా మరో 200 మంది వరకు మార్కెట్ లోపల, బయట వ్యాపారాలు చేస్తున్నారు. వీటికి తోడు బయట కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి టెండర్లు నిర్వహించి 30 మంది వ్యాపారులకు అప్పగించారు. వ్యాపారులకు అప్పగించిన అధికారులు అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తి చేయకపోవడం, కమర్షియల్ కాంప్లెక్స్‌లో అద్దె వసూళ్లలో ప్రతిబంధకాలతో ఈఏడాది పెద్ద మొత్తంలో మార్కెట్ ఆదాయానికి గండి పడే అవకాశం ఉంది.

పూర్తికాని అగ్రిమెంట్..

కూరగాయల మార్కెట్‌లోని 95 మంది కమీషన్ వ్యాపారుల్లో 82 మందికి మడిగెలు కేటాయించారు. ఇందులో 20 మడిగెల్లోని వ్యాపారులతో నేటికీ అగ్రిమెంట్ ప్రక్రియ చేయించలేకపోయారు. కమీషన్ వ్యాపారులు తాము పొందిన మడిగెల్లో వ్యాపారం చేసుకుంటున్నా.. మార్కెట్ అధికారులు మిన్నకుండిపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అగ్రిమెంట్ లేకుండా తక్‌పట్టీలు రాయకుండా ఎలా కమీషన్ వ్యాపారులుగా చెలామణీ అవుతున్నారో మార్కెట్ అధికారులకే తెలియాలి.

కవర్‌షెడ్‌పై నిర్లక్ష్యం..

మార్కెట్‌లో ఓపెన్ ప్లాట్లు కేటాయించడంతో కొనుగోలుదారులు లోపలకు రావడం లేదని కవర్‌షెడ్‌లోని 158 మంది చిల్లర వ్యాపారులు పలుమార్లు అధికారులకు మొర పెట్టుకున్నారు. ఓపెన్ ప్లాట్లలో గిరాకీ ఉన్నందున కవర్‌షెడ్ ఖాళీగా మారడంతో పార్కింగ్‌గా మారింది. ఈప్లాట్లకు అద్దె ఎక్కువగా ఉన్నందున తగ్గించి అగ్రిమెంట్ చేయాలని వ్యాపారులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈవిషయాన్ని మార్కెట్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఏడాదిగా ఎలాంటి అద్దె వసూలు చేయని పరిస్థితులు నెలకొన్నాయి.

కమర్షియల్ లాస్..

మోడల్ మార్కెట్‌కు అనుసంధానంగా నిర్మించిన కమర్షియల్ కాంప్లెక్స్ అద్దెలు వసూలు కాకపోవడంతో మార్కెట్‌కు పెద్ద మొత్తంలో నష్టం వచ్చింది. 30 షాపులకు టెండర్లు నిర్వహించి ఒక్కొక్కరి వద్ద 3 నెలల అద్దెలను అడ్వాన్సుగా తీసుకుని అప్పగించారు. ఈకాంప్లెక్స్‌లో ప్రతీ నెల రూ.6.25లక్షలు వసూలు కావాల్సి ఉంది. అద్దెలు ఎక్కువగా ఉన్నాయని అగ్రిమెంట్ చేసుకున్న వారిలో చాలా మంది వదిలేశారు. అగ్రిమెంట్‌లో ఉన్న నిబంధనలు పరిగణనలోకి తీసుకొని 2, 3 నెలలు చూసి వెంటనే ఈషటర్లకు రీ టెండర్లను నిర్వహిస్తే మార్కెట్‌కు ఆదాయం వచ్చేది. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లుగా ఇప్పుడు అద్దెలు చెల్లించని, కోర్టు కేసుల్లో ఉన్న వాటిని మినహాయించుకుని మిగిలిన 18 షట్టర్లకు ఈనెల 22న టెండర్లు నిర్వహిస్తున్నట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

మార్కెట్‌కు నష్టమెంతంటే..

- కమీషన్ వ్యాపారులకు అప్పగించిన మడిగెల నుంచి ప్రతి నెలా సుమారు రూ.3 లక్షలు అద్దెల రూపంలో రావాల్సి ఉంది. ఇందులో అగ్రిమెంటు, తక్‌పట్టీలు లేక సుమారు రూ.20 లక్షల వరకు ఆదాయం మార్కెట్‌కు దక్కడంలేదు.
- ఓపెన్ ప్లాట్లు వివిధ సైజులు 230 ప్లాట్లు అధికారికంగా కేటాయించారు. ఒక్కో దానికి కనీసం రూ.800 చొప్పున అనుకున్నా.. ఏడాదికి(12)నెలలకు రూ.22,08,000లు ఆదాయం కోల్పోయినట్లు.
- కూరగాయల మార్కెట్‌లోని కవర్ షెడ్‌లో 158 మంది చిల్లర వ్యాపారులకు కేటాయించారు. నిర్ణయించిన ప్రకారం అద్దె రూ.2,300 చొప్పున 12 నెలలకు రూ.43,60,800లు ఆదాయం కోల్పోయినట్లు.
- కమర్షియల్ కాంప్లెక్స్‌లో 30 షటర్లకు నెలకు రూ.6,25,000లు వసూలు కావాల్సి ఉంది. ఏడాదికి రూ.75 లక్షల ఆదాయం మార్కెట్‌కు రావాల్సి ఉంది. ఎందరు కట్టారు? ఎవరు కోర్టుకు వెళ్లా రు? అద్దెలు కట్టకున్నా.. ఏడాది వరకు ఎందుకు నిరీక్షించారు? అనే విషయాలు అధికారులకే తెలియాల్సి ఉంది.

సంస్కారం మరిచి మాట్లాడుతున్నారు

- ఉనికి కోసం రేవంత్‌రెడ్డి, షర్మిల పాదయాత్రలు
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫైర్


సింగరాజుపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మంత్రి ఎర్రబెల్లి, కలెక్టర్ శివలింగయ్య

జనగామ/దేవరుప్పుల: బీఆర్‌ఎస్‌పై, సీఎం కేసీఆర్‌పై, నాయకులపై రేవంత్‌రెడ్డి, షర్మిల కనీస సంస్కారం మరిచి పచ్చిగా మాట్లాడుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అదే విధంగా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లిలో ఉచిత కుట్టుమిషన్ కేంద్రం వద్ద మహిళల మధ్య సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ శివలింగయ్యతో కలిసి మంత్రి కేక్ కట్ చేశారు. అనంతరం కామారెడ్డిగూడెంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద మొక్కలు నాటారు. దేవరుప్పుల చౌరస్తాలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ అధ్యక్షతన కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి ఆయా చోట్ల మాట్లాడుతూ.. ఆర్టీఏ పేరిట బ్లాక్‌మెయిల్ రాజకీయాలతో పబ్బం గడుపుకునే రేవంత్‌రెడ్డి, కబ్జాలు, గుండాగిరి తదితర కేసుల్లో పాతుకుపోయిన జంగా రాఘవరెడ్డి తనపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లా కేంద్రానికి మెడికల్ కాళాశాల వచ్చిన తర్వాత, పాలకుర్తిలో హాస్పిటల్ అని మొరుగుతున్నారన్నారు. రాయపర్తి సమీపం మహబూబ్‌నగర్‌కు చెందిన ముస్లింల భూములు ఎవరి పేరిట ఉన్నాయో తెలుసుకుని మాట్లాడితే మంచిదన్నారు. తెలంగాణ ఉద్యమానికి సంబంధం లేని షర్మిల కూడా మాట్లాడడం శోచనీయమన్నారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలనే సంకల్పంతో.. గత పాలకులు వదిలేసిన పనులను సీఎం కేసీఆర్ మొదలు పెట్టారన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ కార్యాలయ సమన్వయకర్త డాక్టర్ సుల్తాన్‌రాజా, దేవరుప్పుల మండల అధ్యక్ష, కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, సుందర్‌రామిరెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్,నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

లైంగిక దాడికి యత్నం

నెక్కొండ: గుండ్రపెల్లి గ్రామానికి చెందిన ఓ దళిత మహిళపై లైంగికదాడికి యత్నించిన అదే గ్రామానికి చెందిన తక్కెళ్లపెల్లి జితేందర్‌రావుపై పోలీసులు కేసు నమోదు చేశారు. నెక్కొండ సీఐ హత్తీరాం నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 13న గ్రామ చివరన ఉన్న తమ ఇంట్లో ఉంచిన యూరియా బస్తాల కోసం మహిళ వచ్చింది. ఆమెను గమనించిన జితేందర్‌రావు ఒంటరిగా ఉన్న ఆమెపై అవమానంగా వ్యవహరించడంతోపాటు అత్యాచారానికి యత్నించాడు. అవమానానికి గురైన ఆమె హైదరాబాద్‌లో ఉన్న భర్త దగ్గరికి వెళ్లి జరిగిన విషయాన్ని చెప్పింది. దీంతో సదరు దంపతులు ఈవిషయమై గ్రామ పెద్దలను ఆశ్రయించారు. పెద్దల సమక్షంలో జరిగిన పంచాయితీకి జితేందర్‌రావు రాలేదు. దీంతో ఆమె ఈనెల 16న రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దళిత మహిళను అవమానపర్చడం, అత్యాచారానికి యత్నించడంపై పోలీసులు కేసు నమోదు చేశారు. నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు శుక్రవారం సాయంత్రం విచారణ జరిపారు.

తెలుగును పరిరక్షించడం మన బాధ్యత

- ఏపీ శాసనమండలి పూర్వ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్
- విశ్రాంత ఐఏఎస్ విజయభాస్కర్‌కు కవితాప్రసాద్ పురస్కారం


మాట్లాడుతున్న ఏపీ పూర్వ శాసనసభాపతి మండలి బుద్ధప్రసాద్

విద్యారణ్యపురి: తెలుగును పరిరక్షించడం మన అందరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ పూర్వ సభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ రజతోత్సవాల్లో భాగంగా శుక్రవారం హనుమకొండలోని సామ జగన్మోహన్‌రెడ్డి స్మారక భవనంలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కవిత ప్రసాద్ సేవలను కొనియాడారు. కవితాప్రసాద్ కవిత్వ తత్వాన్ని యూనివర్సిటీ ఆర్ట్స్అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య విశ్లేషించారు. తుమ్మూరి లక్ష్మణరావు కవితా ప్రసాద్ కావ్యాల్లోని పద్యాలు వినిపించారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి దీర్ఘాషి విజయభాస్కర్‌కు కవితాప్రసాద్ పురస్కారాన్ని అందించి సత్కరించారు. రామశాస్త్రి, వెంకటయ్య, జనార్దన్‌ను సత్కరించారు. ఆ సంస్థ బాధ్యులు గిరిజామనోహర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సంస్థ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎన్‌వీఎన్‌చారి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్, బీఎంరెడ్డి, భాస్కర్, పొట్లపల్లి, విద్యార్థి, మురళీధర్ సాహితీవేత్తలు, ఆసంస్థ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయదారుడిపై పీడీ యాక్ట్


ఖానాపురం: బాలును చర్లపల్లి జైలుకు తరలిస్తున్న ఎక్సైజ్ అధికారులు

గీసుకొండ: మండలంలోని నందనాయక్ తండాకు చెందిన భూక్య భిక్షపతి గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తుండగా అతడిపై 8 కేసులు నమోదయ్యాయి. అతడిలో మార్పు రాకపోగా.. మళ్లీ విక్రయాలు చేస్తుండడంతో పీడీ చట్టం ప్రయోగించి అరెస్టు చేసి హైదరాబాద్‌లోని చర్లపెల్లి జైలుకు తరలించినట్లు శుక్రవారం పరకాల స్టేషన్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ కె.జగన్నాథరావు తెలిపారు. భిక్షపతిని గతంలో గుడుంబా విక్రయిస్తున్నాడని గీసుకొండ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని, పరకాలలో రిమాండ్ చేసినప్పటికీ బెయిల్‌పై వచ్చి మళ్లీ అమ్మకాలు చేస్తున్నాడని, బ్రీచ్ కేసు నమోదు చేసి అతడి నుంచి రూ.1.50 లక్షల రుసుము వసూలు చేసినట్లు తెలిపారు. అయినా అతడు తన తీరు మార్చుకోకపోవడంతో.. తమ శాఖ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్‌రావు ఆదేశాలు, కలెక్టర్ ఉత్తర్వుల మేరకు పీడీ చట్టం కింద కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు.

బెల్లం రవాణా చేస్తున్న వ్యక్తిపై..

ఖానాపురం: మండలంలోని నాజీతండాకు చెందిన బెల్లం వ్యాపారిపై పీడీ యాక్టు కేసు నమోదు చేసి జైలుకు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ రాజసమ్మయ్య తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం ఆయన వివరాలు వెల్లడించారు. నాజీతండాకు చెందిన అజ్మీర బాలు బెల్లం, పటిక, నాటుసారా రవాణా చేస్తూ పలుమార్లు ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడినట్లు తెలిపారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ అమలు చేసి బాలును గురువారం రాత్రి చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గుడుంబా తయారు చేసినా, బెల్లం రవాణాకు పాల్పడినా పీడీ యాక్టు అమలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వర దేవస్థానం పాలకవర్గ నియామకం

కాళేశ్వరం: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వరముక్తీశ్వరస్వామి దేవస్థానం పాలకవర్గం నియామక ఉత్తర్వులు దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి శుక్రవారం వెల్లడయ్యాయి. ఆనియామక పత్రంలో లింగంపల్లి శ్రీనివాసరావు, కలికోట దేవేందర్, అడువ సమ్మయ్య, కుంభం పద్మ, సిద్ధాంతి భానుప్రకాశ్, మెండ వెంకటస్వామి, బండి రాజయ్య, ఆరెల్లి సత్యనారాయణ, అనంతుల రమేశ్‌బాబు, కామిడి రాంరెడ్డి, దేవుడ శ్యాంసుందర్, ఎస్.రాజయ్య, డి.ప్రశాంత్‌రెడ్డి, కొరిపల్లి దేవేందర్‌రెడ్డితో పాటు ఎక్స్ అఫిషియో మెంబర్‌గా ఆలయ అర్చకుడు త్రిపురారి కృష్ణమూర్తిశర్మను నియమిస్తూ కమిషనర్ అనీల్‌కుమార్ ఉత్తర్వులు వరంగల్ అసిస్టెంట్ కమిషనర్ సునితకు పంపారు. త్వరలో 14 మంది డైరెక్టర్లు, ఎక్స్ అఫీషియో మెంబర్ల ప్రమాణ స్వీకారం ఉండనుంది. వీరి పదవీకాలం ఏడాది పాటు ఉండనుంది. డైరెక్టర్లు అంతా కలిసి చైర్మన్‌గా ఒకరిని ఎన్నుకోనున్నారు. కాగా.. ఇప్పటికే మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ పుట్ట మధుకర్ మహదేవపూర్ మండలం అంబట్‌పల్లికి చెందిన లింగంపల్లి శ్రీనివాసరావును సూచించినట్లు సమాచారం.

నిట్‌లో ‘క్యూరా-23’

కాజీపేట అర్బన్: నిట్ వరంగల్‌లోని స్కూల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ‘క్యూరా-23’ వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. నిట్ డైరెక్టర్ ఎన్వీ.రమణారావు, బెంగళూరు ఐఐఎం డైరెక్టర్ రిషికేష్ కృష్ణన్‌లు రామన్ సెమినార్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మేనేజ్‌మెంట్ విద్యార్థులు ఆవిష్కరణలపై దృష్టి సారించాలని రమణారావు కోరారు. బెంగళూరు ఐఐఎం డైరెక్టర్ రిషికేష్ కృష్ణన్ మాట్లాడుతూ.. మెషిన్ లెర్నింగ్, ఐఓటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లలో ఇంజనీరింగ్ విద్యతో స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ పులి రవికుమార్, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ హెడ్ రమాదేవి, ఫ్యాకల్టీ అడ్వయిజర్ గోపాల్, స్టూడెంట్ కోఆర్డినేటర్ తేజస్విని, తదితరులు పాల్గొన్నారు. క్యూరా-23లో భాగంగా విద్యార్థులకు హౌజ్ ఆఫ్ రీసోర్స్, మైండ్‌ఫెస్ట్, పిచ్ ఫర్ఫెక్ట్ పోటీలు నిర్వహించారు. వేడుకలు రెండు రోజులపాటు జరగనున్నాయి.